Andhra Jyothi 01-12/06/15

# చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ హంగులు

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను సంస్థ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణం పనులు చివరి దశలో ఉండడంతో అక్కడ కల్పిస్తున్న ఇతర వసతులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ హంగులతో సుమారు రూ.5.5 కోట్ల వ్యయంతో 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్ఎంఆర్ నిర్మిస్తోందన్నారు. నాలుగు అంతస్థుల్లో నిర్మిస్తున్న ఈ ఆధునాతన భవనంలో ఆంగ్ల, తెలుగు మీడియం తరగతులు వేర్వేరుగా నిర్వహించేందుకు విశాలమైన తరగతి గదులను నిర్మించామన్నారు. ఇంతకు ముందు కూకట్‌పల్లిలోనూ హెచ్ఎంఆర్ ఇలాంటి ప్రమాణాలతోనే పాఠశాల భవనాన్ని నిర్మించిందని ఎన్వీఎస్ రెడ్డి గుర్తుచేశారు. హెచ్ఎంఆర్ సీఈ అండ్ సీజీఎం ఎండీ జియావుద్దీన్, సీనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



చాదర్‌ఘాట్‌లో పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

Nava Telangana 01-12/06/15

# పాఠశాలను సందర్శించిన మెట్రో ఎండి

- రూ. 5.5 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనుల పరిశీలన
- కార్పోరేట్ సంస్థలకు ధీటుగా ఉండాలని సూచన

5లో...





# పాఠశాలను సందర్శించిన మెట్రో ఎండి





పాఠశాల పనులను పరిశీలిస్తున్న మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి

**సిటీబ్యూరో :** చాదర్‌ఘట్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి గురువారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణం నుంచే మెట్రో కారిడార్ వెళ్తుండడంతో అక్కడ జరుగుతున్న మెట్రో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ చాదర్‌ఘట్ ప్రభుత్వ పాఠశాలను 40వేల చదరపు అడుగులతో రూ.5.5కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరికొన్ని రోజుల్లో పాఠశాల ప్రారంభోత్సవం చేస్తామన్నారు. హెచ్ఎంఆర్ ప్రమాణాలతో చాదర్‌ఘట్‌లోని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిర్మించామని చెప్పారు. నాలుగు ఫ్లోర్లతో నిర్మించిన ఈ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన ఉంటుందని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెట్రో అధికారులు జీయావుద్దీన్, సీనియర్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

Sakshi Dt 12/06/15

# మెట్రో నిధులతో ప్రభుత్వ పాఠశాల

**రూ.5.5 కోట్లతో చాదర్‌ఘాట్ పాఠశాల నిర్మించిన హెచ్ఎంఆర్**



**హెచ్ఎంఆర్ నిధులతో నిర్మించిన చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి**

సాక్షి,సిటీబ్యూరో: హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ విడుదల చేసిన రూ.5.5 కోట్ల నిధులతో నిర్మించిన చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..ఈ పాఠశాల భవనాన్ని అంతర్జాతీయ ప్రమాణాలు,అన్ని వసతులతో 40 వేల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంలో నిర్మించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల భవంతులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించడం నగరంలో ఇదే ప్రథమమన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, ఆంగ్ల,తెలుగు మాధ్యమ పాఠశాలలు నడపుకునే అవకాశం ఉందన్నారు. మెట్రో అలైన్‌మెంట్ కారణంగా పాత భవనాన్ని తొలగించిన నేపథ్యంలో ఈ నూతన భవంతిని హెచ్ఎంఆర్ నిధులతో నిర్మించి ఇచ్చామన్నారు. మరి కొన్ని వారాల్లో ఈ నూతన పాఠశాల భవనాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలోనూ హెచ్ఎంఆర్ నిధులతో నూతన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించామన్నారు. ఆయన వెంట చీఫ్ ఇంజినీర్ జియాఉద్దీన్ తదితరులున్నారు.